# ఎమ్మెల్యేను సన్మానించిన బయప్పగారిపల్లి సింగిల్ విండో కార్యవర్గం



**పలమనేరు,పెన్ పవర్, జులై 31**

నియోజకవర్గ శాసనసభ్యులు అమర్నాథ రెడ్డిని పలమనేరు మండలం బయప్పగారి పల్లి సింగిల్ విండో కార్యవర్గ సభ్యులు గురువారం సాయంత్రం సన్మానించారు. బయప్పగారి పల్లి సింగిల్ విండో చైర్మన్ గా వెంకటముని రెడ్డి, డైరెక్టర్లుగా భాస్కర్, వెంకట్రామయ్యలు నియమితులయ్యారు. దీంతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మండల నాయకులు నాగరాజు రెడ్డి, మల్లీశ్వర్ రెడ్డి, వెంకటరత్నం,జగదీష్ నాయుడు, సెల్వరాజ్, స్వతంత్ర బాబు,కవీంద్ర నాయుడు,అమర్నాథరెడ్డి,నరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## రెడ్ బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో

# ఎమర్జెన్సీ పరిస్థితులు



ప్రతిపక్ష నేతను చూసి వణుకుతున్న ప్రభుత్వం

రోడ్లను తవ్వడం దేశంలోనే టిడిపికే చెల్లింది

ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో అవినీతి మాఫియా

సప్త సముద్రాల అవతల ఉన్న ఎవరిని వదిలిపెట్టను

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి









**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జూలై 31:**

రెడ్ బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలోఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణి తో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు.మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా సెక్యూరిటీ కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు.సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్ బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలా దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీడీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి మీద14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు.

టీడీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు రెడ్డి సంతకం ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు నాయుడు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీడీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు.లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటున్నారు. సిలికా, క్వార్ట్జ్ ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్ కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు.నందిగం సురేష్ ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డి మీద ఉన్న కోపంతోనే మిథున్ రెడ్డి పై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్ ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది (పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు.చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటికైనా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.

## సేనాని ఆశయాలకు మచ్చగా నాయుడుపేట సైనికులు

# గ్రావెల్ మాఫియా రాజకీయం...

రోసనూరు, నెలబల్లిలో మైనింగ్ మాఫియా కేంద్రంగా మారిన జనసేన నాయకుల కార్యకలాపాలు

పవన్ కళ్యాణ్ ఆశయాలను తునాతునకలు చేస్తున్న సూళ్లూరుపేట జనసేన నేతలు

గ్రావెల్ మాఫియాకు మధ్యవర్తిత్వం వహిస్తున్న పేట పట్టణ అధ్యక్షుడు

జనసేన పేరుతో చట్టవ్యతిరేక దందాలకు పట్టణ నేతే చూపుడు మార్గదర్శి?



**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 31**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం రోసనూరు, దొరవారిసత్రం మండలంలోని నెలబల్లి గ్రామ పరిధిలో రాత్రిపూట జరుగుతున్న గ్రావెల్ తవ్వకాలు, తరలింపులు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతున్నాయి. జనసేన పార్టీకి చెందిన పేట పట్టణ అధ్యక్షుడే ఈ అక్రమాల వ్యవహారానికి కేంద్ర బిందువుగా మారాడనే ఆరోపణలు జనసైనికుల మధ్య తీవ్ర కలవరాన్ని కలిగిస్తున్నాయి. పార్టీ అధినేత, ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గతంలో మైనింగ్ మాఫియాపై వాడి వేడి విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఆశయాలు, విలువలు, ప్రజల పక్షపాతం... ఇవన్నీ పక్కనపెట్టి రెండు పేట పట్టణ అధ్యక్షులు మాత్రం పార్టీ పేరు మీద అక్రమ సంపాదనకే ప్రయాణిస్తున్నారు అన్నది ఇప్పుడు పలువురు జనసేన కార్యకర్తల వేదనగా మారింది.

**పవన్ కళ్యాణ్ ఆశయాలపై తుంగలో తొక్కిన పట్టణ అధ్యక్షులు**

నెత్తిన పార్టీ పదవి, చేతిలో పట్టణ నాయకత్వం ఉన్నవాడు... జనసేన పార్టీ సిద్ధాంతాలను కాలరాస్తూ మాఫియా శక్తులకు తోడ్పాటునిస్తున్నాడంటే పార్టీకి అతీతంగా ప్రమాదమే. రాత్రివేళల్లో మట్టిని తరలిస్తూ, ప్రభుత్వ స్థలాలు గ్రావెల్ తో నింపుతు మాఫియాకు మార్గం వేస్తూ జనసేన పార్టీని అవహించిన విధంగా వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణలు ఇప్పుడు ఖచ్చితంగా వినిపిస్తున్నాయి. మరో పేట పట్టణ జనసేన అధ్యక్షుడు మున్సిపల్ ఎన్నికల్లో గతంలో కౌన్సిలర్గా వ్యవహరించిన ఈయన అప్పట్లోనే అధికారుల హెచ్చరికలతో మట్టి తవ్వకాలు ఆపిన సందర్భాలు ఉన్నాయి. మరో పేట పట్టణ జనసేన అధ్యక్షుడు ఇప్పుడు ఉన్న స్థాయిని దుర్వినియోగం చేస్తూ, మాఫియా కార్యకలాపాలకు అడ్డాగా మారాడు. అధిక ముడుపులు చెల్లించి పోలీసులకు, రెవెన్యూ అధికారులకు, మీడియా ప్రతినిధులకు లెక్కల చెల్లింపులు చేశామంటూ, బెదిరింపులకు దిగుతున్న ఈ నేత తీరుపై కార్యకర్తలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పార్టీలో పనిచేస్తున్న నిజమైన కార్యకర్తల నిస్సహాయత...**

ఇలా అక్రమాలకు పాల్పడుతున్న నేతల్ని చూసి, పార్టీకి కట్టుబడి ఉండే కార్యకర్తలు, జనసైనికులు చలించిపోతున్నారు. "మేము పవన్ సిద్ధాంతాల కోసం ఉద్యమిస్తే, ఇలా కొందరు పార్టీ పేరు చెప్పుకొని దందాలకు దిగడం ఎంత వేదనకరమో మాటల్లో చెప్పలేం" అంటూ పార్టీకి అంకితమైన కార్యకర్తలు వాపోతున్నారు. నాయుడుపేట జనసేన అధ్యక్షుడు వ్యవహారం అధినేత ఆశయాలకు తూట్లు పొడుస్తోందని, ఈ వ్యవహారాలన్నీ కేంద్ర నాయకత్వానికి, పవన్ కళ్యాణ్ కు తెలియజేయాలని కొందరు కార్యకర్తలు ఇప్పటికే సన్నద్ధమవుతున్నట్టు సమాచారం. శ్రీకాళహస్తి ఘటన తర్వాత... జనసేనకు మరో దెబ్బపుడే శ్రీకాళహస్తిలో కోట వినూత హత్య కేసు ద్వారా జనసేనకి తలవంచే పరిస్థితి వచ్చింది. అలాంటి సమయంలో సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన నాయకులు, పేట పట్టణ అధ్యక్షుడి ఇలా ముడుపులు, బెదిరింపులు, అక్రమ మైనింగ్ వంటి వ్యవహారాలు జిల్లాలో పార్టీని మరింత అపకీర్తికి గురిచేసేలా మారుతున్నాయి. ఇందులోనే తీవ్ర సమస్య ఏమిటంటే – ఈ నేత వెనుక స్థిరంగా నిలబడి ఉన్న నియోజకవర్గ నాయకుడే ఇటీవలే ప్రతిష్టాత్మక పదవిని చేపట్టిన వ్యక్తి అని స్థానికంగా చర్చ జరుగుతోంది.

**మళ్లీ పాత చరిత్ర తెరపైకి...:** గతంలో కూడా ఇదే పేట పట్టణ అధ్యక్షుడు, ఎమ్మెల్యే భర్త పేరును, ప్రముఖ నాయకులు పేరును వినియోగించి తవ్వకాలు నడిపినట్టు వినికిడి. అప్పట్లో అధికారులు తగిన చర్యలు తీసుకుని, తవ్వే యంత్రాలను సూళ్లూరుపేట ఆర్డీఓ సీజ్ చేయడం జరగడంతో మైనింగ్ పనులు ఆగాయి. కానీ ఇప్పుడు నియోజకవర్గం జనసేన నాయకుడుకు మధ్యవర్తిత్వం వహిస్తూ ఉన్న స్థాయిలో మరింత శక్తివంతంగా తిరిగి వేదికపైకి వచ్చారు.

**రాజకీయ దుమారం... కూటమి నేతల కౌంటర్లు...**

ఈ వ్యవహారం కేవలం జనసేనలోనే కాదు టీడీపీ, బీజేపీ వర్గాల్లోనూ అసహనం రేపుతోంది. కూటమి నాయకులే ఇప్పుడు నాయుడుపేట జనసేన నాయకులు, పట్టణ అధ్యక్షులు తీరును బహిరంగంగానే విమర్శిస్తున్నట్టు సమాచారం. ప్రజలతో గెలవాలని పార్టీలు పోరాడుతున్న సమయంలో, పార్టీ పేరు చెడగొడుతున్న నేతలను పట్టించుకోకపోతే నష్టమే అధికమవుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**దొరవారిసత్రం రెవిన్యూ అధికారుల వివరణ**

సదరు గ్రావెల్ తవ్వకాలుపై దొరవారిసత్రం మండల తహసీల్దారుకు ఫోన్ ద్వారా సంప్రదించగా ఫోన్ కు సమాదానము చెప్పలేదు. తరువాత స్థానిక వీఆర్వోకు ఫోన్ ద్వారా వివరణ అడగగా సదరు నెలబల్లి రెవిన్యూలో గ్రావెల్ నింపుతున్న నీటి గుంటలు సర్వే చేసే వరకు గ్రావెల్ తోలకం ఆపడం జరిగింది అని తెలిపారు. రెండు రోజుల క్రితం గ్రావెల్ తరలింపు అడ్డుకోవడం జరిగింది అని తెలియజేశారు. గ్రావెల్ తవ్వకాలు జరిపే ప్రదేశం మన మండల పరిధిలోకి రాదు అని అది పెళ్లకూరు మండలానికి చెందినది అని ఆయన వివరణ ఇచ్చారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు సిబ్బందికి అవగాహన సదస్సు



**పలమనేరు,పెన్ పవర్, జూలై 31**

పలమనేరు మలేరియా సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్యకేంద్రం నందు ఏఎన్ఎంలకు,పంచాయతీ సెక్రెటరీలకు మరియు ఆశా కార్యకర్తలకు వాటర్ బార్న్ డిసీజెస్ గురించి మరియు వెక్టార్ బార్న్ డిసీజెస్ గురించి, ఫుడ్ బార్న్ డిసీజెస్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . సమావేశానికి హాజరైన జిల్లా వైద్యాధికారి సాలె వేణుగోపాల్ మాట్లాడుతూ.. వాటర్ బార్న్ డిసీజెస్, టైఫాయిడ్,పచ్చకామర్లు మొదలైన వ్యాధులు రాకుండా ఉండాలంటే గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంక్ ను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలన్నారు.త్రాగునీటిని కాచి చల్లార్చి తాగడం వలన వాటర్ బార్న్ డిసీజెస్ నుంచి రక్షణ పొందవచ్చునని, ఇంకా వెక్టార్ బార్న్ డిసీజెస్ మూడు రకాల దోమలు అనగా ఎన్నాఫిలిస్ దోమ ద్వారా మలేరియా జ్వరం ద్వారా ఏడిస్ ఈజిప్ట్ దోమ ద్వారా డెంగ్యూ జ్వరము మరియు చికున్ గున్యా జ్వరం క్యూలెక్స్ దోమ ద్వారా బోదకాలు మెదడువాపు జ్వరం వస్తాయి.కాబట్టి పైన తెలిపిన జ్వరాలు రాకుండా ఉండాలంటే దోమల యొక్క లార్వాలను గుర్తించి సెవెన్ డేస్ సైకిల్ను బ్రేక్ చేయడం ద్వారా దోమల వృద్ధిని అరికట్ట వచ్చునన్నారు.డ్రైడే ఫ్రైడే సమర్థవంతముగా చేయడం ద్వారా అనగా మంచినీటి నిల్వలు మరియు మురికినీటి నిల్వలలోని దోమల లార్వాలను గుర్తించి తొలగించడం ద్వారా పై మూడు రకాల దోమలను అరికట్టి ఐదు రకాల జ్వరాలు రాకుండా చూడవచ్చు నన్నారు.ఫుడ్ బార్న్ డిసీజెస్ లో వేడిగా ఆహార పదార్థాలను తినవలెనని,పాత్రలకు మూతలను వేసి ఉంచవలెనని,నిల్వ ఉన్న పదార్థాలను పారబోయవలెనన్నారు. ఈ సమావేశంలో ఏఎన్ఎంలు ఆశాలు గ్రామాల్లో తిరిగినప్పుడు ప్రజలకు పై వ్యాధుల గురించి అవగాహన కల్పించ వలసినదిగా జిల్లా మలేరియా అధికారి ఆదేశించినారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్,ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిని అనౌకి,పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శులు,ఏఎన్ యంలు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్ల పని భారం తగ్గించండి

### అంగన్వాడి వర్కర్స్- అండ్ హెల్పర్స్ యూనియన్






**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 31**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట,తడ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల నందు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ కలసి మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినత పత్రం ఇచ్చి,నిరసన తెలియజేశారు. అంగన్వాడి వర్కర్లకు ఇప్పటికే పని భారం ఎక్కువగా ఉందని, ఫోన్లలో రకరకాల సర్వేలతో, రకరకాల పనులతో పిల్లలకు చదువు చెప్పే సమయం లేకుండా పోతుందని, అదనంగా ప్రతినెల 1వ తేదీ ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కూడా మమ్మల్ని ఇవ్వమనడం దారుణంగా ఉందని తెలిపారు. మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతానికి ఆగస్టు నెల ఒకటో తేదీ మాత్రమే పెన్షన్ పంపిణీ చేస్తామని అటు తర్వాత నుంచి మేము పెన్షన్ ఇవ్వమని తెలిపారు. పై కార్యక్రమంలో సూళ్లూరుపేట ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఎం హైమావతి, సిఐటియు నాయకులు కే లక్ష్మయ్య, సిహెచ్ సుధాకర్,మరియు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## ఎంవిఆర్ డిగ్రీకాలేజీలో బజాజ్ ఫిన్సర్వ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్







**పలమనేరు, పెన్ పవర్, జులై 31**

గంగవరం మండల కేంద్రంలోని ఎంవీఆర్ డిగ్రీ కళాశాల నందు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా బజాజ్ ఫిన్ సర్వ్ సంస్థ డిగ్రీవిద్యార్థులకు గత నెలరోజులుగా జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం గురువారం తో పూర్తి అయినట్లు ప్రోగ్రామ్ ఇన్చార్జి రామకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బజాజ్ ఫిన్ ప్రోగ్రామ్ ద్వారా బ్యాంకింగ్,ఇన్సూరెన్స్, కమ్యూనికేషన్లతో పాటు స్కిల్ లో తమ కంపెనీ నిపుణులు అవగాహన కార్యక్రమం 96 గంటల పాటు జరిపినట్లు తెలిపారు.విజయవంతంగా శిక్షణా కార్యక్రమం పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం ఉంటుదన్నారు. విద్యార్థులకు ఈ కార్యక్రమం మా కెరీర్ కి చాలా ఉపయోగకరంగా ఉందని,ఈ అవకాశాన్ని అందించిన కళాశాల కరెస్పాన్డెంట్ ఎంవీఆర్ రెడ్డి,ప్రిన్సిపాల్ లక్ష్మిసుధ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.శిక్షణ అందించిన నిపుణులు సుబాష్,శ్రీకృష్ణ, రామ క్రిష్ణ,రాధాకృష్ణలకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి కామిరెడ్డి



**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 31**

తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనలో భాగంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంలో వైఎస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి వెంట పెళ్ళాకూరు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఇన్వెస్టర్ శరెమని వేడుకలు

**శ్రీ కాళహస్తి పెన్ పవర్ , జులై 31 :**

శ్రీకాళహస్తి, పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా శరెమని వేడుకలు నిర్వహించారు.విద్యార్థులలో పాఠశాల వయస్సు నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించడం కోసం ప్రతి సంవత్సరం పాఠశాల క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతున్నదనీ ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులను ప్రకటిస్తూ బ్యాడ్జెస్ ప్రధానం చేయడమే ఇన్వెస్టర్ శరెమని అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పి కే.నరసింహమూర్తి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే నీతి నిజాయితీ లతో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తయారవ్వాలని తెలిపారు.ప్రిన్సిపల్ రూపాదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ముఖ్యపాత్రను పోషిస్తున్నాయని తెలిపారు. డిఎస్పి , ప్రిన్సిపల్ గెలుపొందిన విద్యార్థులకు బ్యాడ్జెస్ ఇవ్వడం జరిగింది. గెలుపొందిన వారు



మార్చ్ ఫస్ట్ నిర్వహించి ప్రతిజ్ఞను చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపల్ విచ్చేసిన అతిథి డిఎస్పికి శాలువాను కప్పి సత్కరించి



గ్రీన్ ఇండియా మిషన్ లో భాగంగా మొక్కను ఇవ్వడం జరిగింది. ఏజీఎం సురేష్ మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ త్రివేణి, ఇన్చార్జిలు కల్పన,శ్రీహరి, ఏవో సురేష్ రెడ్డి మరియు హౌస్ మాస్టర్స్ సుబ్రహ్మణ్యం భాను సునీల్ తాజ్,పిటి మేఘన పాల్గొన్నారు.

# వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరగాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు,పెన్ పవర్,జులై 31**

వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరగాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పూతలపట్టు,జీడినెల్లూరు నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్టీఆర్ హౌసింగ్ గృహ నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులు, డిఈలు,ఏఈలు,పిఆర్ ఏఈ లతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ దశలలో ఉన్న గృహాలను,లేఅవుట్లను ప్రతిరోజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించాలని ఆదేశించారు.రోజువారీ లక్ష్యాలు పెట్టుకొని పని చేయాలని, పురోగతి సాధించాలని సూచించారు.లబ్దిదారులను ప్రోత్సహించి నిర్మాణాల్లో ఆశాజనక ఫలితాలు సాధించాలని చెప్పారు. విద్యుత్, తాగునీరు,డ్రెయిన్లు, అప్రోచ్ రోడ్లు వంటి సాముదాయక మౌలిక వసతుల కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గుత్తేదార్లతో మాట్లాడి పనుల్లో జోరు పెంచాలని చెప్పారు.పేస్ అథెంటికేషన్,స్టేజ్ అప్డేషన్ ప్రక్రియలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్ధిదారులు తెలియజేయాలని చెప్పారు.ప్రతి ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ నెలకు రెండు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని ఆదేశించారు.అదే విధంగా నెలకు నాలుగు ఇళ్ల వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణం పనులు పురోగతి సాధించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్ధిదారులు తెలియజేయాలని చెప్పారు.వివిధ లేఔట్ లలో పలు సమస్యలపై ఆరా తీశారు.అప్రోచ్ రోడ్డు కొరకు,విద్యుత్ సౌకర్యం కొరకు,త్రాగు నీటి కొరకు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నాకు నివేదికలు అందజేసిన నిధులు మంజూరు చేయడం జరుగు తుందని తెలిపారు. హౌసింగ్ నిర్మాణాల గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. హౌసింగ్ అక్కర్లేని లబ్ధిదారుల జాబితాను హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్సీ,బీసీ వర్గాల వారికి రూ.50వేలు,ఎస్టీలకు రూ.75వేలు ప్రభుత్వం అందిస్తున్న అదనపు సాయంపై మరింత అవగాహన కల్పించాలన్నారు. పూతలపట్టు నియోజకవర్గం సంబంధించి 10,348 ఇళ్ళు మంజూరు కాగా ఇందులో రూ.14.20 కోట్ల ఖర్చుతో 7,896 ఇళ్లు పూర్తయినవని, 2217 గృహాలువివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.

జులై నెలకు సంబంధించి 35 గృహాలు స్టేజ్ కన్వర్షన్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం కింద 863 మందికి 2.19 కోట్ల ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని తెలిపారు.జీడినెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి 10,740 2 మంజూరు కాగా ఇందులో రూ.14.54 కోట్లతో 8,057 ఇళ్లు నిర్మాణాలు పూర్తికా బడి నాయని 2,454 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.జులై నెలకు సంబంధించి 76 గృహాలు స్టేజి కన్వెన్షన్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు.అదనపు ఆర్థిక సహాయం కింద 1,191 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్లు ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలోకి జమచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ లు, రాఘవయ్య, యోగమత్యనాయుడు, హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# కీ.శే. కె.రాములు వర్థంతి సందర్భంగా దోమ తెరలు, భోజనం ప్యాకెట్లు వితరణ



**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) 31**

కావలి పట్టణంలోని బుడంగుంట గిరిజన కాలనీలో గురువారం నెల్లూరు పట్టణ నివాసులు కీ శే కె.రాములు 31వ వర్థంతి సందర్భంగా వారి కుమారులు కోడల్లు కె.శ్రీనివాసరావు-ఎన్ సి లలిత దంపతులు, మరియు డిల్లీలో నివాసం ఉంటున్న కె.కనకారావు-విజయలక్ష్మి దంపతుల సహకారంతో 30 పేద కుటుంబాలకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో దోమ తెరలు, భోజనం ప్యాకెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ ఖాధర్ బాషా మాట్లాడుతూ బుడంగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న గిరిజనులు ఎన్నో సంవత్సరాలుగా పూరి గుడిసెల్లో ఉంటూ జీవిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి వీరి పరిస్థితిని గుర్తించి అందరికీ గృహాలను నిర్మిస్తూ ఉండటం గొప్ప విషయం అని తెలిపారు. ఇల్లు నిర్మిస్తున్న సందర్భంగా గిరిజనులంతా తమ పూరి గుడిసెలన పడేసి రోడ్డు మీద నివసిస్తున్న సందర్భంగా పిల్లలకు దోమలు కుట్టకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో నేడు కీ శే కె.రాములు జ్ఞాపకార్థంగా దోమ తెరలు , భోజనం ప్యాకెట్లు అందజేసిన దాతలు కె శ్రీనివాసరావు - యన్ సి లలిత,కె.కనకారావు- విజయలక్ష్మి దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు , షేక్ ఖాధర్ బాషా ,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

# పి4 కార్యక్రమంలో పేద కుటుంబాల అభివృద్ధికి సహాయపడాలి- మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా

**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 31**

జీరో పోవర్టీ-పి4 కార్యక్రమంలో చేరి,పేద కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు సహాయపడాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పిలుపునిచ్చారు.గురువారం మేనకూరు సెజ్ లోని పరిశ్రమల యజమానులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్‌ను సంపన్నం,ఆరోగ్యవంతం, ఆనందంగా మార్చుదాం! పి 4 కార్యక్రమం ద్వారా కుటుంబాన్ని దత్తత తీసుకోవడం,ఒక కుటుంబానికి దీర్ఘకాలిక మార్గదర్శకత్వం,ఆర్థిక సహాయం అందించి,వారిని స్వయం-సమృద్ధివైపు నడిపించడం,ఇందులో ఆర్థిక సహాయం కంటే ఎక్కువ ఉంటుందన్నారు.విద్య,ఉపాధి, మరియు ఆర్థిక స్థిరత్వంలో వారికి మార్గనిర్దేశం చేయడం ఉంటుందన్నారు. అవసరానికి నిధులు సమకూర్చడం,దీర్ఘకాలిక నిబద్ధత లేకుండా,వ్యక్తిగత, కుటుంబ లేదా గ్రామ స్థాయిలో ఒక నిర్దిష్ట అవసరాన్ని తీర్చడానికి ఒకేసారి ఆర్థిక సహాయం అందించడం.ఇందులో పిల్లల విద్య, చిన్న



వ్యాపారానికి మద్దతు ఇవ్వడం, లేదా గ్రామంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటివి ఉంటాయని వివరించారు. జరిగింది.ఈ కార్యక్రమంలో మేనకూరు సెజ్ కమీషనర్ డాక్టర్ కన్నలి తిరుపాల్,సెజ్ బిల్ కలెక్టర్ శ్రీనివాసులు,పలు కంపెనీల హెచ్ఆర్ లు పాల్గొన్నారు.

## బ్రేక్స్ ఇండియా కంపెనీ సంప్‌లో పడి కార్మికుడు కార్మికుడు దుర్మరణం



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 31**

నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ లో ఉన్న బ్రేక్స్ఇండియా కంపెనీ సంప్ లో పడి ఓ కార్మికుడు దుర్మరణం పాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గుంటూరుకు చెందిన శ్రీరామ్( 25) బ్రేక్స్ ఇండియా కంపెనీలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు.గురువారం కంపెనీలో పని చేసేందుకు వచ్చిన శ్రీరామ్ ప్రమాదవశాత్తు సంప్ లో పడిపోయాడు.సుమారు గంట తర్వాత తోటి కార్మికులు గమనించి అతనిని బయటకు తీసి నాయుడుపేట పట్టణం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు సూచించడంతో మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా బ్రేక్స్ ఇండియా కంపెనీలో ప్రమాద భరితంగా ఉన్న సంప్ పై ఎలాంటి బండలు ఏర్పాటు చేయకపోవడం వల్లే విధులు నిర్వర్తించడం కోసం వచ్చిన కార్మికుడు శ్రీరామ్ ప్రమాదవశాత్తు సంప్ లో పడి మృతి చెందారని కార్మికులు అంటున్నారు.కాగా మేనకూరు సెజ్ లోని పలు పరిశ్రమల్లో ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు అనేకమంది కార్మికులు మృతి చెందుతున్నారు.పరిశ్రమల యాజమాన్యాలు భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## మానవ అక్రమ రవాణా వ్యతిరేక చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### *లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి*



**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) జులై 31**

సమాజంలో మానవ అక్రమ రవాణా పై పటిష్టమైన చర్యలు తీసుకొని ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కావలి లోక్ అదాల సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. జలదంకి మండలం జమ్మలపాలెం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రం లో గురువారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈస్ఫూర్తితో మహిళలు చిన్నారులు ప్రమాదంలో ఉన్నప్పుడు 1098 మరియు 181 అదే విధంగా 112 లాంటి హెల్ప్ లైన్ సహాయంతో రక్షణ పొందాలని కోరారు. సమాజంలో ఎవరైనా ప్రలోభాలకు గురిచేసి బాలికలను అక్రమ రవాణాకు పాల్పడితే అలాంటి వారిపై శిక్షలు జరిమానాలు ఉంటాయని తెలిపారు. ప్రజలు పౌర సంస్థలు మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం స్ఫూర్తితో మహిళా చట్టాలపై అవగాహన పెంచుకొని రక్షణ పొందాలని కోరారు. ప్రజా ప్రతినిధులు అధికారులు పౌర సంస్థలు నిరంతరం ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి కేంద్రం కార్యకర్త సుజాత మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## మహిళా భక్తురాలిపై దాడిచేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకోవాలి

**పలమనేరు,పెన్ పవర్,జులై 31**

మహిళా భక్తురాలిపై దాడిచేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకోవాలని గురువారం నాగులమ్మ దేవస్థానం కమిటీ సభ్యులు గంగవరం సి.ఐ.ప్రసాద్ ను కోరారు. ఇదే విషయాన్ని బుధవారం డీఎస్పీకి కూడా పిర్యాదు చేశామని,కావున వెంటనే నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారణ చేసి భక్తులకు న్యాయం చేయాలని సభ్యులు కోరారు.విలువైన ఆస్తులను,భక్తులను కాపాడాలని కోరామన్నారు.సి.ఐ.ప్రసాద్ మాట్లాడుతూ.. లీగల్ ఒపీనియన్ తీసుకొని,దానిప్రకారం చర్యలు ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పుగలెంది,సుధాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు శరవణ కుమార్,గేట్ వంశీ జగన్,ప్రసాద్, శ్రీను,వి.హెచ్.పి.సిద్దయ్య,సత్యసప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# మన్నవ విజయ కుమారి రెండవ వర్ధంతి సందర్భంగా పలువురి పేద విద్యార్థులకు స్కాలర్షిప్ వితరణ

### భారీగా హాజరైనటీడీపీ నాయకులు, అభిమానులు








**కావలి పెన్ పవర్ కావలి**

పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రవిచంద్ర సతీమణి మనవ విజయ కుమారి రెండవ జ్ఞాపకార్థం దినోత్సవం సందర్భంగా గురువారం కావలి వెంగళరావు నగర్ లోని వారి స్వగృహం నందు ప్రముఖులు హాజరయ్యారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మనవ అభిమానులు మొదటగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. మనవ విజయ కుమారి జ్ఞాపకార్థంగా 12 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు చొప్పున మొత్తం 60 వేల రూపాయల స్కాలర్షిప్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏఎంసి. చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు కమ్మవారి సేవా సంఘం బాధ్యులు గడ్డం శ్రీనివాసులు నాయుడు,ప్రొఫెసర్ ఏవీ నాయుడు, మన్నవ రవిచంద్ర సోదరులు స్వర్గీయ మానవ చంద్రమౌళి తనయుడు మానవ యశ్వంత్ చౌదరి చేతుల మీదగా ఈ స్కాలర్షిప్ ను అందజేయడం జరిగింది. అనంతరం భక్తులు మాట్లాడుతూ, రాష్ట్ర రాజకీయాల్లో మంచి విలువలు కలిగిన కుటుంబం నుంచి మన్నవ రవిచంద్ర వచ్చారని మొదటి కాలేజీ విద్యార్థి దశ నుంచి కూడా ఇప్పటివరకు కూడా తను తన కుటుంబ సభ్యులు తన సహోదరులు అందరు కూడా తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ, నీతి, నిబద్ధత, క్రమశిక్షణ, కలిగి విద్యార్థి దశ నుండి పార్టీలో చురుకుగా పాల్గొంటూ అంచలంచెలుగా నాయకులుగా ఎదిగారు. ఒకప్పుడు కావలి నియోజకవర్గం తను కనుసన్నల్లో అధికారులు కనుసన్నల్లో మెలిగే దిశగా తను అధికారం సంపాదించుకోవడం విశేషం. గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆలపాటి రాజా, కోడెల శివప్రసాద్, హోమ్ మినిస్టర్ గా పనిచేయుచున్న దినాల్లో తను ఎంతోమందికి ఉద్యోగుల విషయం సమస్యలనూ రాజకీయంగా ఎంతోమందికి మంచి చేసిన వ్యక్తి అని ఈ విషయం ప్రజలకు తెలిసిందే, తెలుగుదేశం పార్టీకి ఎంతోమంది ఎమ్మెల్యేలు మంత్రులు వచ్చారు పోతున్నారు.. కానీ మన్నవ వంశం మాత్రం తెలుగుదేశం పార్టీలోనే ఇప్పటికీ కొనసాగుతుండడం విశేషం. తెలుగుదేశం పార్టీ నాయకులుగా కొనసాగుతున్నారని, రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తును తెలుగుదేశం పార్టీ అందించబోతుందని ఇప్పటికే అధిష్టానం వారి విషయంలో ఒక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అలాగే కావలి నియోజకవర్గం మరియు ఉదయగిరి నియోజకవర్గం అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుఅవ్వడం విశేషం.

## కావలి లో 141వ నేత్రదానం



**కావలి : పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) పవర్ జులై 31**

కావలి పట్టణం పుల్లారెడ్డి నగర్ కు చెందిన అల్లి బుజ్జమ్మ( 82 ) గురువారం వారి స్వగృహము నందు వృద్ధాప్యంతో మరణించారు. కావలి రెడ్‌క్రాస్ మరణానంతర సేవల విభాగం కన్వీనర్ కలికి శ్రీహరిరెడ్డి ప్రేరణతో ఆమె కుమారుడు అల్లి ప్రసాదరావు తన తల్లి నేత్రదానానికి అంగీకరించారు. కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగం పర్యవేక్షకురాలు ఇలింద్ర శ్రీవాణి బుజ్జమ్మ నేత్రాలను నెల్లూరు మోడరన్ ఐ బ్యాంక్ కు దానం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఆమె కార్నియాలను మోడరన్ ఐ బ్యాంకు టెక్నీషియన్ నాగేశ్వరరావు సేకరించారు. కుటుంబసభ్యులకు కలికి శ్రీహరిరెడ్డి నేత్రదాన ప్రశంసాపత్రాన్ని అందచేసారు. మరణానంతరం నేత్రదానం చేయుట వలన మరో ఇద్దరికీ చూపు కల్పించవచ్చని, నేత్రదానాన్ని కుటుంబ సంప్రదాయంగా పాటించాలని ఇలింద్ర శ్రీవాణి పేర్కొన్నారు. నేత్రదాత బుజ్జమ్మ కుమార్తెలు శైల, సుగుణ, విజయ, భాగ్యలక్ష్మి, కోడలు సునీత, మనవరాళ్లు ప్రియభాను, సుప్రియ, మనవడు ద్వారకాశాయిలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు. కాగా ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 141వ వ నేత్రదానమని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ తెలిపారు.

## ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఉన్నాయో వాటిని గుర్తించి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి: జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు



**తిరుపతి/పెన్ పవర్/జులై 31**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఉన్నాయో వాటిని గుర్తించి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని బిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ నందు జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల సరళీకరణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ..ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఉన్నాయో వాటిని గుర్తించి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రాంతాల మార్పు కోసం వచ్చిన 7 నియోజక వర్గాల్లోని 33 పోలింగ్ కేంద్రాలని గుర్తించామన్నారు. పేర్లు మార్పు కొరకు 8 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. అదేవిధంగా 1200 దాటినా పోలింగ్ కేంద్రాలను 162 కేంద్రాలుగా గుర్తించి రెండు పోలింగ్ కేంద్రాలను కలిపి ఒక పోలింగ్ కేంద్రంగా చేయుటకు జిల్లాలో నాలుగు పోలింగ్ కేంద్రాలను గుర్తించారన్నారు. ఈ మేరకు జిల్లలోని అన్ని రాజకీయ పార్టీల వారిని అభ్యంతరాలు ఏమైనా ఉంటె తెలపమన్నారు.

## అన్నా క్యాంటీన్ ఆరోపణలపై మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ పరిశీలన

**కావలి పెన్ పవర్ జులై 31**

రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మరల తిరిగి అన్న క్యాంటీన్ ను పున్న ప్రారంభించడం జరిగింది. మొదటిలో కొంత నాణ్యత కనిపించినప్పటికీ రాను రాను గ్రామీణ నాణ్యత లోపించినట్లు సమాచారం ఆ విధంగానే కావలి పట్టణంలో ఉన్న అన్నా క్యాంటీన్ మీద ప్రజలు కొన్ని ఆరోపణలు చేసినప్పటికీ స్పందించిన కావలి మున్సిపల్ కమిషనర్ గురువారం రాత్రి అన్నా క్యాంటీన్ పరిశీలించారు. ప్రజలపై వచ్చిన ఆరోపణలు సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ భోజనం చేస్తున్న ప్రజలతో కొద్దిసేపు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆహారం కొరతయితే ఎక్కువ ఇండెంట్ పెట్టుకోవాలని సూచించారు.




## ప్రజలపై భారం పడే స్మార్ట్ మీటర్లు రద్దుచేయాలి




**పలమనేరు,పెన్ పవర్, జులై 31**

రాష్ట్రప్రభుత్వం ప్రజలపై భారీ స్థాయిలో భారం మోపడానికి స్మార్ట్ మీటర్లు పెడుతున్నదని దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని జిల్లా సీపీఎం కార్యదర్శి వాడ గంగరాజు అన్నారు. గురువారం పలమనేరు మున్సిపల్ పరిధిలోని నీల కుంట నందు సిపిఎం ఆధ్వర్యంలో ఇం టింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వాడ గంగరాజు మాట్లాడుతూ..గత ప్రభుత్వం ఆదాని మీటర్లు పెట్టడానికి సెకీ ఒప్పందం చేసుకున్న సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి మంత్రులు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ మీటర్లు పెడితే పగలగొట్టండని ప్రచారం చేసిన నాయకులు నేడు అధికారంలోకి వచ్చిన వెంటనే అదే సెకీ ఒప్పందాన్ని కొనసాగిస్తూ వేగంగా స్మార్ట్ మీటర్లు పెట్టడం దారుణమన్నారు.స్మార్ట్ మీటర్ల వలన ప్రజలను మూడు స్లాబ్లుగా విభజించి రేట్లు పెంచుతారని తెలిపారు. అదేవిధంగా ఐదు వేల రూపాయలు విలువ చేసే మీటర్లు ప్రజల దగ్గర నుంచి 14వేల రూపాయలు వసూలు ప్రక్రియ చేస్తున్నారని తెలిపారు.ఫోన్లు రీఛార్జ్ చేసే విధంగా కరెంటు బిల్లులు కూడా ఫోన్లో రీఛార్జ్ ముందుగా చేసుకోవాలని ఫోన్లో బ్యాలెన్స్ లేకపోతే కరెంటు కట్ అవుతుందని తెలిపారు. పేదలను చీకటిలో మార్చే పరిస్థితి నేడు ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. కార్పొరేట్ సంస్థ ఆదానికి లాభం చేకూర్చే విధంగా విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు.ప్రజలపై వేల కోట్లు భారంపడే స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే వ్యాపార సంస్థలకు పెట్టారని పెట్టినచోట వేల రూపాయల బిల్లులు వస్తున్నాయన్నారు. ఇంటింటికి పెట్టే ప్రక్రియ ప్రారంభించబోతున్నారని దీనిని మొదట్లోనే ప్రజలందరూ వ్యతిరేకిస్తే వెనక్కివెళ్తారని తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే గతంలో జరిగిన విద్యుత్ పోరాటం లాగా మరో విద్యుత్ పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా,పట్టణనాయకులు రాజా,జయంతి,హైదర్ వలీ,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని కలసిన రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం సభ్యులు



**పలమనేరు,పెన్ పవర్, జులై 31**

పలమనేరు నియోజకవర్గంలో రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘం సలహాదారులు రెడ్డివారి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆసంఘం అధ్యక్షులు జయరాం రెడ్డి(పెద్దవెలుగుటూరు) ఉపాధ్యక్షులు రవిచంద్ర రెడ్డి(కీలపట్ల)చంద్రారెడ్డి (వి.కోట,సి.ఎల్లగరం) జనరల్ సెక్రటరీ వెంకటముని రెడ్డి (నక్కపల్లి)జాయింట్ సెక్రటరీ వేమారెడ్డి (ముదరం పల్లి)గంగాధర్ రెడ్డి(తాతిరెడ్డిపల్లి)కోశాధికారి మల్లీశ్వర్ రెడ్డి (కాప్పల్లి)పిఆర్ఓ శీను రెడ్డి(జరవారిపల్లి)మంజునాథరెడ్డి(కంచిరెడ్డి పల్లి)అడ్వైజర్ కిషోర్ గౌడు(బైరెడ్డిపల్లి), అమరనాథరెడ్డి (గంగవరం),ప్రతాప్ రెడ్డి (ఏడూరు),రంగనాథ్ (వి.కోట),సుబ్రహ్మణ్యం రెడ్డి(పెద్దపంజాని), గౌరవ అధ్యక్షులు నాగరాజరెడ్డి (ముసళ్ళమడుగు), రవికుమార్ రెడ్డి (ఇల్లూరు)వీరితో పాటు 25మంది ఎగ్జిక్యూటివ్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఇల్లూరు అమరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ మరియు డిజిటల్ అరెస్ట్‌ల పై ప్రతిఒక్కరు అవగాహనకల్గి ఉండాలి






**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 31**

ఏర్పేడు మండలం,పాపనాయుడుపేట పంచాయతీ లో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేసిన జన సురక్ష ప్రోగ్రాంలో భాగంగా సైబర్ క్రైమ్ మరియు డిజిటల్ అరెస్ట్ ల పై ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని మరియు సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ అయినా %ఆఖఐఔఖ, ఆఖఅఐఔఖ, జుఆఖ% పథకాలను ప్రతి ఒక్కరూ చేసుకోవాలని వీటి ద్వారా ఆక్సిడెంట్ మరియు సహజమరణం సంభవిస్తే 4లక్షలరూపాయలవరకు లబ్ధి పొందే అవకాశం ఉంటుంది అని వారు ప్రజలకు సూచించారు, అదేవిధంగా అకౌంట్స్ నామినేషన్ చాలా ముఖ్యమని చెప్పారు ఈ కార్యక్రమం లో యూనియనబ్యాంక్ జోనల్ డీజీఎం సూర్యప్రకాష్ రావు మరియు పాపానాయుడుపేట యూనియన్ బ్యాంక్ శాఖ మేనేజర్ సతీష్ ,శ్రీకాళహస్తి సిఎఫ్ ల్ కౌన్సెలర్స్ చిగురుపాటి కిరణ్, దక్కిలి వినోద్ కుమార్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి స్వామి సేవలో చంద్రగిరి ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 31**

శ్రీకాళహస్తీశ్వర స్వామిని గురువారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దర్శించుకున్నారు. నాని తల్లి లక్ష్మీ భారతి కర్మ క్రియలు ముగిసిన అనంతరం సాంప్రదాయబద్ధంగా శివాలయాన్ని దర్శించుకున్నారు. స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# గోనెపల్లెలో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ

**ఇరు వర్గాలు పరస్పరం దాడులు.**
**నలుగురికి తీవ్ర గాయాలు.**
**పొలం తగాదా విషయమై ఘర్షణ.**
**క్షతగాత్రులను గిద్దలూరులో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలింపు.**






**కొమరోలు పెన్ పవర్ జూలై 31**

కొమరోలు మండలం గోనెపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ జరిగింది. పొలం కొలతల విషయమై ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఆ దాడులలో ఒక వర్గానికి చెందిన నలుగురికి తీవ్ర గాయాలు కాగా, వారిని 108 వాహనంలో గిద్దలూరు లోని ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఆసుపత్రికి తరలించినట్లుగా గోనెపల్లి గ్రామస్తులు తెలిపారు. ఆ గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఆ గ్రామానికి చెందిన పెద్దినేని కొండయ్య పెద్దినేని చంద్రయ్య కుటుంబాల మధ్య పొలం కొలతల విషయమై గత చాలాకాలంగా మనస్పర్ధలు ఏర్పడ్డాయి. ఆ విషయమై ఇరు కుటుంబాల వారు రెవెన్యూ అధికారులను, గ్రామ పెద్దలను, పలువురు ప్రజా ప్రతినిధులను ఆశ్రయించారు .అయినప్పటికీ వారి సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. దీనితో రోజురోజుకు రెండు కుటుంబాల మధ్య విభేదాలు, వైషమ్యాలు పెరిగిపోతూ వచ్చాయి. గ్రామ పెద్దలు ఇరు కుటుంబాల వారికి నచ్చచెబుతూ శాంతి చేస్తున్నప్పటికీ ,వారిలో పగ విద్వేషాలు పెరుగుతూ వచ్చాయి. కాగా బుధవారం సాయంత్రం పొలం దగ్గర ఇరు కుటుంబాల వారు ఘర్షణ పడ్డారు. ఆ సందర్భంగా ఒకరి పైఒకరు దాడులు చేసుకున్నారు. ఒక వర్గం వారు ముందస్తు ప్రణాళికతో రంగంలోనికి దిగటంతో రెండో వర్గం వారికి బలమైన గాయాలయ్యాయని ఆ గ్రామస్తులు తెలిపారు. దాడులలో కారం, కర్రలు, రాళ్ల తోపాటు మారణాయుధాలు కూడా వినియోగించి ఉంటారని ఆ గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు .అంతేకాక పొరుగు జిల్లాకు చెందిన స్థానికేతరులు కూడా దాడులలో పాల్గొని ఉంటారని ఆ గ్రామస్తులు భావిస్తున్నారు. పరస్పరం జరిగిన దాడులలో ఒక వర్గానికి చెందిన పెద్దినేని చంద్రయ్య కుటుంబ సభ్యులైన పెద్దినేని వెంకటేశ్వర్లు, పెద్దినేని శేఖర్, వసంత, రమణయ్య లకు తీవ్ర గాయాలైనట్లుగా వారు తెలిపారు. ఘర్షణ, దాడులు జరిగిన సమయములో వర్షం కురుస్తున్నందువల్ల ఆ సమాచారం తమకు తెలియలేదని, దీనితో తాము కూడా సంఘటనా స్థలానికి వెళ్లలేకపోయామని ఆ గ్రామస్తులు వివరించారు .దాడులలో పలువురు గాయపడినట్లుగా సమాచారం అందడంతో కొమరోలు 108 వాహన ఈఎంటి డి సి హెచ్ గురువయ్య, పైలట్ ఎస్.కె రసూల్ వాహనంతో సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన నలుగురిని 108 వాహనంలో గిద్దలూరు ఆస్పత్రికి తరలించారు. తమ ప్రత్యర్థి కుటుంబాల వారే ముందుగా తమపై దాడులకు పాల్పడ్డారని రెండో వర్గం వారు చెబుతున్నట్లుగా గ్రామస్తులు చెప్పారు. కాగా ప్రశాంతంగా గ్రామస్తులందరం కలిసి మెలిసి ఐకమత్యంగా జీవిస్తున్న తమ గ్రామంలో రెండు కుటుంబాల మధ్య ఘర్షణ దాడులు జరగటం దురదృష్టకరం విచారకరమని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు గతంలో కూడా ఎప్పుడు కూడా జరగలేదని ఆ గ్రామస్తులు చెబుతున్నారు. గోనెపల్లె లో జరిగిన ఘర్షణ దాడుల కు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని కొమరోలు హెడ్ కానిస్టేబుల్ నారాయణ తెలిపారు. అయితే ఘర్షణలో తీవ్రంగా గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడంతో వైద్యుల సూచన మేరకు అక్కడి పోలీసులు క్షతగాత్రులనుంచి వాంగ్మూలం నమోదు చేసి, సమాచారాన్ని తమకు తెలియజేస్తారని ,ఆ మేరకు తాము కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఆయన తెలిపారు.

## కొంపల్లి రాజేశ్వరి సేవలు అనిర్వచనీయం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 31**

ఉపాధ్యాయురాలిగా, సామాజిక సేవకురాలిగా కొంపల్లి రాజేశ్వరి అందించిన సేవలు అనిర్వచనీయమని మహిళాభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ళ అరుణ అన్నారు. హెచ్ సియం జూనియర్ కళాశాల విశ్రాంత ప్రధాన అధ్యాపకురాలు కొంపల్లి రాజేశ్వరి ప్రథమ వర్ధంతి గురువారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని మహిళాభ్యుదయ సమితి కార్యాలయం శక్తిసదన్ లో జరిగినది. ఈ సందర్భంగా ముందుగా రాజేశ్వరి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తేళ్ళ అరుణ మాట్లాడుతూ విద్యారంగంలో అనేక దశాబ్దాలు ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతంగా తీర్చిదిద్దిన రాజేశ్వరి పదవి విరమణ తర్వాత శక్తిసదన్ లో సుమారు 10 సంవత్సరాలు సేవలు అందజేశారన్నారు. కార్యక్రమంలో కొంపల్లి సికిందర్, నాళం నరసమ్మ, మారేపల్లి సూర్యకుమారి, బీరం అరుణ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ ను కలిసిన టిడిపి నాయకులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 31**

మండలంలోని రెవెన్యూ సమస్యలు పరిష్కారాన్ని కోరుతూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ ను గురువారం తహశీల్దార్ కార్యాలయంలో కలిశారు ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల స్థాయిలో రైతులకు ఎదురవుతున్న జాయింట్ ఎల్పీ నెంబర్, పట్టాదార్ పాసుబుక్ లు జాప్యం, ఆన్లైన్ ఆలస్యం వంటి సమస్యలు, గ్రీన్ ఫీల్డ్ రోడ్ కు భూములు కోల్పోయి నష్టపోయిన రైతుల సమస్యలను, మండలంలో రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు ఈ సందర్భంగా తహశీల్దార్ స్పందించి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు కలిసిన వారిలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల టిడిపి నాయకులు ఎన్.సి మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, చావా చంద్రశేఖర్, పావలి తిరుపతయ్య, కుక్కా తిరుపతయ్య, ధనెంకుల నాగరాజు తదితరులు ఉన్నారు.

# రికార్డులు పరిశీలించి న్యాయం చేయండి- బాధితుల విజ్ఞప్తి

**పామూరు, పెన్ పవర్, జూలై31**

మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో ప్రభుత్వ భూములపై వివాదాలు చెలరేగాయి. సర్వే నంబరు 110లో ప్రభుత్వం అప్పట్లో పంపిణీ చేసిన భూములకు సంబంధించి తమకు పూర్తి అధికారాలు ఉన్నాయని, ఆయా రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.గ్రామస్తులైన తిరువీధి విజయలక్ష్మి, దారపనేని తిరుపతమ్మలుకు 1987లో కనిగిరి అసైన్మెంట్ కమిటీ మా పేర్లపై భూములు మంజూరు చేసిందన్నారు. ఒక్కొక్కరికి ఐదు ఎకరాల చొప్పున పథకం కింద పంపిణీ జరిగింది. ఇందుకు సంబంధించి వన్ బి, అడంగల్, 1ఎ, డీకే రిజిస్టరు, మాన్యువల్ అడంగల్, డిజిటల్ అడంగల్ వంటి ప్రభుత్వ పత్రాలలో మాకు సంబంధించిన వివరాలన్నీ స్పష్టంగా ఉన్నాయి. కానీ మా కుటుంబ యజమానులు మరణించిన తరువాత కొంతమంది వ్యక్తులు భూమిపై ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల మేమే దుక్కులు దున్ని సాగు చేశాం. భూమి మనదేనని చెబుతూ మేము సాక్ష్యాధారాలతో ఉన్నా కూడా, కొందరు వ్యక్తిగత కక్షలతో సమస్యలు సృష్టిస్తున్నారు. ప్రభుత్వమే మంజూరు చేసిన భూములకు ఇప్పుడు మాకు సమస్యలు



ఎదురవుతుండడం బాధాకరం అని వారు వాపోయారు.ఈ విషయంపై తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు స్పందిస్తూ సంబంధిత ప్రభుత్వ పత్రాలను పూర్తిగా పరిశీలించి ఎవరి హక్కు వారికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటాం అని భరోసా ఇచ్చారు.

# కలిగిరి ఆది మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి

**మృతదేహాన్ని బంధువులకు అప్పగింత.**
**తీవ్ర ఆవేదనకు గురైన రెండు కుటుంబాలు.**



**కొమరోలు పెన్ పవర్ జూలై 31**

భార్య తన మాట వినడం లేదని మనస్థాపం చెంది బుధవారం సాయంత్రం కొమరోలులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న కలిగిరి ఆది మృతదేహానికి గురువారం పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఆది తల్లిదండ్రులకు అప్పగించామని కొమరోలు హెడ్ కానిస్టేబుల్ పి. నారాయణ తెలిపారు. అన్నమయ్య జిల్లా పెద్ద మండెం మండలం, తురకపల్లి గ్రామానికి చెందిన ప్రేమజంట కలిగిరి ఆది, షేక్ సమీరున్ గత ఎనిమిది మాసాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని గత కొంతకాలంగా కొమరోలులో ఒక అద్దె గృహంలో నివాసం ఉంటున్నారు .అయితే వారిద్దరి మధ్య ప్రేమతో పాటు విభేదాలు కూడా పెరుగుతూ వచ్చాయి. వ్యవసాయ కూలీగా సంపాదిస్తున్న ఆది ఆదాయం కుటుంబ ఖర్చులకు, ఇంటి అద్దెలకు సరిపోకపోవడంతో తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య సమీరున్ ను ఒప్పించే ప్రయత్నం చేశాడు .అయితే సమీరున్ అందుకు అంగీకరించకపోవడంతో ఇద్దరి మధ్య తరచుగా వాగ్వివాదం జరుగుతూ ఉండేదని ఆది మిత్రుడు తెలిపాడు. కాగా భార్య తన మాట వినడం లేదని, ఆవేదన చెందిన ఆది బుధవారం సాయంత్రం భార్య లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న కొమరోలు హెడ్ కానిస్టేబుల్ నారాయణ తమ సిబ్బందితో సంఘటన చేరుకొని పరిస్థితిని సమీక్షించారు .అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి సమాచారాన్ని ఆది తల్లిదండ్రులకు తెలిపారు .కాగా గురువారం ఇరు కుటుంబాల సభ్యుల సమక్షంలో శవ పంచనామా నిర్వహించామని, పోస్టుమార్టం అనంతరం ఆది మృతదేహాన్ని ఆది తల్లిదండ్రులకు అప్పగించామని హెడ్ కానిస్టేబుల్ నారాయణ తెలిపారు. ఆది ఆత్మహత్య చేసుకోవడంతో ఆది, సమీరున్ కుటుంబాలలో విషాదం నెలకొన్నది.

## మిట్టపాలెం పాఠశాలకు 100 లీటర్లు కెపాసిటీ కలిగిన వాటర్ కూలర్ బహుకరణ

**దాతకు అభినందనలు తెలిపిన ఎంఈఓ, ఉపాధ్యాయులు**



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 31**

మండల కేంద్రమైన గుడ్లూరులోని మిట్టపాలెం ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల కోరిక మేరకు గుడ్లూరుకు గొల్ల నాగేశ్వరావు సహకారంతో కందుకూరు వాసవీనగర్ కు చెందిన కొత్త మాలకొండయ్య దంపతులు మరియు కొత్త శ్రీనివాసులు దంపతులు కలసి 100 లీటర్లు కెపాసిటీ కలిగిన వాటర్ కూలర్ ను గురువారం ఎంఈఓ ఎం.గోవర్ధన్ సమక్షంలో పాఠశాల ఆవరణలో అందజేశారు. దీని విలువ సుమారు రూ:30000/- వరకు ఉంటుందని తెలిపారు. ఎంఈఓ, ఉపాధ్యాయులు మరియు స్కూల్ పిల్లల సమక్షంలో గొల్ల నాగేశ్వరరావు ప్రారంభించి స్కూల్ ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ తిరుపతి రెడ్డి, ఎస్.కె.రసూల్, చిన్నమ్మాయి మరియు ఎస్.కె మెహరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా అనిల్ పుట్టినరోజు వేడుకలు





పొదిలి, పెన్ పవర్, జూలై 31

రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ పుట్టినరోజు వేడుకలు గురువారం నాడు ఎంతో ఘనంగా జరిగాయి మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అనిల్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని, అనిల్ బర్తడే కేక్ ను స్వయంగా కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాదులు లాంటి వారన్నారు అంకితభావంతో, కష్టపడి పని చేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ లో సముచిత స్థానం ఉంటుందన్నారు వరి కుంట్ల అనిల్ లాంటి అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలు ఉండటం పార్టీకి ఎంతైనా మేలు కలుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస అనిల్ కుమార్ ను శాలువా, పూలదండతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ముల్లా కుద్దూస్ తోపాటు పలువురు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధ్యాయ వృత్తిలో మహబూబ్ ముంతాజ్ ఆదర్శనీయం

**పదవి విరమణ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు**





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 31**

కనిగిరి మండలం ఏరువారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పని చేయుచున్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సతీమణి మహబూబ్ ముంతాజ్ ఉద్యోగ విరమణ మహోత్సవ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొన్నారు.గురువారం కనిగిరి పట్నంలో యం. బి .ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పదవి విరమణ మహోత్సవ వేడుకలో కదిరి బాబురావు మాట్లాడుతూ ఉద్యోగ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకువచ్చిన ప్రధానోపాధ్యాయురాలు మహబూబ్ ముంతాజ్ వృత్తి జీవితం పలువురికి ఆదర్శంగా నిలిచినట్లు మహబూబ్ ముంతాజ్ సేవలను కొనియాడారు.శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అబ్దుల్ గఫార్ , మహబూబ్ ముంతాజ్ దంపతులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.